
ఏటూరునాగారం : నిరసన వ్యక్తం చేస్తున్న శ్రేణులు

గోవిందరావుపేటలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంగపేటలో నిరసనను అడ్డుకుంటున్న పోలీసులు

తాడ్వాయిలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెంకటాపూర్ : ధర్నా చేస్తున్న పార్టీ శ్రేణులు

చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అన్నదాతకు దోఖాపై
బీఆర్ఎస్ కన్నెర్ర

- రైతు భరోసా ఎగవేతపై ఆగ్రహ జ్వాలలు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- ములుగు, జయశంకర్ జిల్లాలో గులాబీ శ్రేణుల ధర్నాలు
- ములుగు జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన
- హాజరైన పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు

అధికారం కోసం ఎన్నికల హామీల్లో భాగంగా పంట రుణం తీసుకున్న ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ, ఒక్కో పంట సీజన్‌లో రైతు భరోసా కింద ఎకరాకు రూ.7500 ఇస్తామని ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నిజ స్వరూపం ఒక్కొక్కటిగా బయటపడుతున్నది. ఇప్పటికే రుణమాఫీలో కొర్రీలు పెట్టగా తాజాగా వాన కాలం సీజన్‌లో ఇవ్వాల్సిన రైతు భరోసాకు ఎగనామం పెట్టింది. యాసంగి నుంచి ఇస్తామని, అదీ రైతు భరోసాపై వేసిన సబ్ కమిటీ రిపోర్టు వచ్చిన తర్వాతే అని కుండ బద్దలు కొట్టింది. దీంతో కాంగ్రెస్ మోసంపై రైతుల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతున్నది. ఇందులో భాగంగా అన్నదాతలకు మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని మండలాలు, గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 20 : రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ పాలనలో బీడు భూములు, ఉరి కొయ్యలకు రైతులు వేలాడే వారని, తెలంగాన ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత కేసీఆర్ రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా నిలిచిందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, మండల అధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశాల అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని భావించిన కేసీఆర్ రైతు బంధు, రైతు బీమా, రైతు రుణ మాఫీ, పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదుకున్నాడన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలల్లోనే 250 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎంపీపీలు రఘుపతిరావు, విద్యాసాగర్‌రెడ్డి, పాక్స్ చైర్మన్ సంపత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖరీమ్, కౌన్సిలర్స్ మురళి, జక్కుం రవి, తిరుపతి, మున్సిపల్ మాజీ చైర్మన్ బండారి సంపూర్ణ రవి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాసర్ల దేవేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు రఘుపతి, ఆలయ చైర్మన్ కుమార్‌రెడ్డి, గండ్ర యువసేన నాయకుడు కరాటే శ్రీను, యూత్ నాయకులు చిరంజీవి, అంబాల జగదీశ్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు ప్రవీణ్, తాళ్లపల్లి సురేందర్‌గౌడ్, సమ్మయ్య, మల్లయ్య, బంటు రమేశ్, పట్టణ, మండల నాయకులు నర్సయ్య, డైరెక్టర్ లక్ష్మయ్య, మహేశ్, ఉప్పుల రమేశ్, పోనగాని రమేశ్, గాజుల రవి, బండి శ్రీను, మల్లయ్య, సుధాకర్, అనిల్, లట్ట రాజబాబు, దేవేందర్‌రావు, పిల్లి వేణు, జుమ్ములాల్, డాక్టర్ రఘు, డాక్టర్ తిరుపతి, మోతె రాజు, కుమార్, వెన్నంపల్లి కృష్ణమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, లక్కం దేవేందర్, వాసాల స్వప్న, బోడ పద్మ, చాట్ల రాములు, దాసరి బ్రహ్మారెడ్డి, నరసింహాచారి, మామిడి కుమార్, పాలవేణి అశోక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కర్నకులను మోసం చేసింది

మొగుళ్లపల్లి : మాయ మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ కర్షకులను మోసం చేసిందని మాజీ జడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేశ్ అన్నారు. మండలకేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు బలగూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు నరహరి వెంకట్‌రెడ్డి, దానబోయిన రాములు, గాలి చంద్రమౌళి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ముడుపు రవీందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నేర్పటి శ్రీనివాస్, నాయకులు బైరగోని లవయ్య, మహ్మద్ రహీం, దార్ల ఆనంద్, దేవునూరి కుమార్, చెక్క శ్రీధర్, సప్పిడి సంపత్, సాంబయ్య, పడిదల జగ్గరావు, జన్నె కమలాకర్, తూముల నరేందర్, బండారి భిక్షపతి పాల్గొన్నారు.

వానకాలం రైతు భరోసా ఇవ్వాలి..

గణపురం : వానకాలం రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండల కేంద్రంలో భారీ నిరసన, ధర్నా చేపట్టగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మీనరసింహారావు, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని, వాన కాలం రైతు భరోసా వెంటనే చెల్లించాలన్నారు. లేకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాలు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎమ్మెల్యేలను తిరుగనివ్వమని, త్వరలో ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు నడిపెల్లి మధుసూదన్‌రావు, చెరుకు కుమారస్వామి, తోట మానసా శ్రీనివాస్, పోతుల ఆగమ్మ, రామంచ భద్రయ్య, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మేకల రజిత, నాయకులు మంద అశోక్‌రెడ్డి, బొట్ల స్వామి, పిన్నింటి శ్రీనివాస్‌రావు, మణిదీప్‌రావు, ఉడుత సాంబయ్య యాదవ్, వైనాల వెంకటేశ్, ఎలబోయిన భద్రయ్య, దరి రాజయ్య, అల్లూరి శ్రీనివాస్, దేవిశెట్టి రామనర్సింహారావు, గాదె శేఖర్, సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి, డాక్టర్ జన్నయ్య, లింగయ్య, పిన్నింటి శ్రీనివాస్‌రావు, శ్రీను, అమ్మరాజు తిరుపతి, కొడారి ఓదెలు, పోతుల విజేందర్, బొబ్బాల సాంబయ్య, గండు శ్రీధర్, వీరస్వామి, ఊర్ల సారయ్య, మార్త సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ రజియా, యూత్ నాయకులు, కేటీఆర్ సేన నాయకులు వీసం భరత్‌రెడ్డి, కర్ర ప్రవీణ్, విష్ణు, పాలకుర్తి సుభాష్, విజయ్ భాస్కర్, వాజిద్, అభి, యాకు, గండు శ్రీధర్, కొడారి ఓదెలు పాల్గొన్నారు.

చిట్యాలలో రాస్తారోకో..

చిట్యాల : రైతు భరోసా వచ్చే సీజన్ నుంచి ఇస్తామన్న మంత్రి తుమ్మల వ్యాఖ్యలను నిరసిస్తూ మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షుడు కాట్రేపుల కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, మడికొండ రవీందర్‌రావు, యూత్ మండల అధ్యక్షుడు టొటం నవీన్, మాజీ వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు, సీనియర్ నాయకులు కర్ర అశోక్‌రెడ్డి, చింతల రమేశ్, పాండ్రాల వీరస్వామి, పేరుమాండ్ల రవీందర్, పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు ఈర్ల మల్లక్క, శ్రీదేవి పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ధర్నా

రేగొండ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని పరకాల-భూపాలపల్లి జాతీయ రహదారిపై పార్టీ శ్రేణుల ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎంఏ హమీద్, గోపాల్‌రావు, సుధాకర్, దగ్గు వెంకటేశ్వర్‌రావు, రఘుసాల తిరుపతిరావు, బండి రమేశ్, పసుల అశోక్, భిక్షపతి పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ సర్కారు

కాటారం : ఇచ్చిన హామీలు నెరవేర్చలేక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ కాటారం మండల నాయకులు ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాలతో ఆదివారం కాటారం చౌరస్తాలో నాయకులు పెద్ద ఎత్తున రాస్తారోకో, ధర్నా చేపట్టారు. నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు ఊర వెంకటేశ్వర్‌రావు, లక్ష్మారెడ్డి, యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సడవలి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండగొర్ల వెంకటస్వామి, జక్కు శ్రావణ్, ఆత్కూరి బాలరాజు, తైనేని సతీశ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు సంతోష్, నిట్టూరు శేఖర్, మహిళా నాయకులు మమత, మంతెన అర్చన, నాగమణి, గాలి సడవలి, వంగల రాజేంద్రాచారి, జాగిరి మహేశ్, మనోహర్, చక్రిగౌడ్, బానయ్య, మాదాసు మొండి, శేఖర్ రెడ్డి, జాడి శ్రీశైలం, రమేశ్, కొండపర్తి రమేశ్, రాజ బాబు, పైడాకుల మహేందర్, పున్నం సతీశ్, గడిపల్లి రవి, వంశీ పాల్గొన్నారు.

గణపురం : ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి..

టేకుమట్ల : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎగవేతను నిరసిస్తూ మండల కేంద్రంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రవి, తిరుపతి, ఉపాధ్యక్షుడు సదానందం, కార్మిక శాఖ మండల అధ్యక్షుడు రామకృష్ణగౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రఘు, ఐలయ్య, రవీందర్, చంద్రయ్య, మహేశ్, ఉమేందర్‌రావు, కోటి, లింగారెడ్డి, లక్ష్మణ్, స్వామి, అక్రమ్, నర్సింగారావు, ఓదెలు, లక్ష్మణ్, సమ్మయ్య, శివ, రాజు, బంగారి, శ్రీను, రాకేశ్, నరేశ్ పాల్గొన్నారు.

రైతు భరోసా కోసం ధర్నా

ఏటూరునాగారం : వర్షాకాలం సీజన్‌లో రైతు భరోసా ఎగ్గొట్టిన ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఎన్నికల హామీలను గద్దెనెక్కిన తరువాత సీఎం రేవంత్‌రెడ్డి విస్మరించారని పార్టీ మండలశాఖ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ అన్నారు. ధర్నాలో పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రాంనర్సయ్య, ధన్నపునేని కిరణ్, ఈసం రామ్మూర్తి, తాడూరి రఘు, దొడ్డ కృష్ణ, చంద్రబాబు, అల్లి శ్రీనివాస్, బట్టు రమేశ్, వావిలాల రాంబాబు, యానాల మల్లారెడ్డి, గండపెల్లి నర్సయ్య, మందపల్లి చంద్రం, కన్నెబోయిన రాజు, చేల నర్సింగారావు, వావిలాల కిశోర్, తిరుపతి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

గోవిందరావుపేట : ప్రభుత్వం రైతు భరోసాపై మోసం చేయడాన్ని నిరసిస్తూ మండలకేంద్రంలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ నర్సింహానాయక్, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్‌రావు, స్వరూప, రామచంద్రునాయక్, చందూలాల్, మాజీ సర్పంచ్ దేవానాయక్, భూరెడ్డి మధు, పూర్ణచందర్, అకినేపల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా ఎగవేతపై వెల్లువెత్తిన నిరసన

మంగపేట : కాంగ్రెస్ ప్రభుత్వం వానకాలం రైతు భరోసా ఎగవేతను నిరసిస్తూ మండలకేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ధర్నా చేశారు. నిరసనకారులను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ధర్నాలో పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, తాటి కృష్ణ, నూనె లింగయ్య, నూతిల కంటి ముకుందం, కాడబోయిన నరేందర్, కోరం సంతోష్, చిలకమర్రి రాజేందర్, చిట్టిమల్ల సమ్మయ్య, బుట్టో, గాదె శ్రీనివాసాచారి, చల్లగురుగుల తిరుపతి, తోలెం నర్సింహారావు, అచ్చ సత్యనారాయణ, కాటూరి సుగుణ, దంతనపల్లి నరేందర్, రవీందర్, సుధాకర్, రామకృష్ణ, సత్యనారాయణ, శ్రీనివాస్‌యాదవ్, రమణ, అర్జున్, బాలకృష్ణ, ప్రశాంత్, రమేశ్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్

తాడ్వాయి : ఎన్నికల హామీలు విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెంటనే రైతు భరోసా చెల్లించాలని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. మండలపార్టీ అధ్యక్షుడు దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వచ్చి ధర్నానను విరమింపజేశారు. కార్యక్రమంలో నాయకులు రమణయ్య, మోహన్‌రావు, వసంతరావు, నాగమ్మ, అరుణ, శ్రీధర్, రాజేందర్, రఫిక్, గోపాల్‌రెడ్డి, బాబురావు, ఎల్లయ్య, సమ్మయ్య ఉన్నారు.

రైతు వ్యతిరేక ప్రభుత్వం

వెంకటాపూర్ : కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి అన్నారు. ఆదివారం తాళ్లపాడు సెంటర్‌లో రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవింద్‌నాయక్, మాజీ జడ్పీటీసీ గై రుద్రమదేవీ అశోక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జహీర్‌పాషా, మాజీ సర్పంచులు మెడబోయిన అశోక్, గట్టు కుమారస్వామి, సాదా యాదగిరి, మాజీ ఎంపీటీసీలు పోశాల అనితావీరమల్లు, దగ్గు ప్రభాకర్, నాయకులు భాసబోయిన పోశాలు, చంటి భద్రయ్య, కుతుబుద్దీన్, నరిగ రాజుకుమార్, రవి, దేవేందర్, రాజుకుమార్, అంతటి రాము, సాధు రాజు, బొంతల రాజు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడలు వంచుతాం..

బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి

ములుగురూరల్, అక్టోబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి రైతులకు న్యాయం జరిగేలా చేయడమే బీఆర్ఎస్ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహారావు మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందన్నారు. తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అంటూనే వారిని మోసం చేస్తున్నదని ఆరోపించారు. రైతులకు న్యాయం జరిగే వరకు కేసీఆర్, కేటీఆర్ ఆధ్వర్యంలో పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కో ఆర్డినేటర్ పాలెపు శ్రీనివాస్, నాయకులు పోరిక గోవింద్‌నాయక్, గండ్రకోట సుధీర్‌యాదవ్, మస్రగాని వినయ్‌కుమార్, కాకులమర్రి ప్రదీప్‌రావు, ఎట్టి జగదీశ్, దేవరనేని స్వామిరావు, బైకాని ఓదేలు, గొర్రె సమ్మయ్య, సానికొమ్ము ఆదిరెడ్డి, పోరిక విజయ్‌రామ్‌నాయక్, ముడుతనపల్లి మోహన్, కొగిల మహేశ్, ఎండీ కాసీం, నేరెళ్ల శంకర్, గరిగె రఘు, కొండబోయిన దిలీప్, దాసరి రమేశ్, కనకం లింగమూర్తి, సురేందర్, కుమార్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి మండలకేంద్రంలో ధర్నా చేస్తున్న నాయకులు

రేగొండ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకుల ఆందోళన

కాటారంలో జాతీయ రహదారిపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు

కార్యకర్తలకు అండగా ఉంటా

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి

మంగపేట, అక్టోబర్ 20 : కార్యకర్తలకు అండగా ఉంటానని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను ఆయన ఆదివారం సాయంత్రం పరామర్శించారు. కత్తిగూడెంకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గోళ్ల పూడి శ్రీకాంత్‌బాబు తండ్రి ప్రసాద్‌శర్మ, బ్రాహ్మణపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండ శ్రీనివాస్ కూతురు పూజ, మంగపేట పీఏసీఎస్ వైస్‌చైర్మన్ కాడబోయిన నరేందర్ తల్లి ఐలమ్మ, తిమ్మంపేటకు చెందిన ఎస్సీసెల్ విభాగం మండల మాజీ అధ్యక్షుడు పూసల నర్సింహారావు తల్లి ముత్తమ్మ, కొత్త మల్లూరుకు చెందిన యూత్ నాయకుడు గుండారపు రమేశ్ తల్లి నాగమ్మ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను ఆదివారం లక్ష్మీనర్సింహారావు పరామర్శించారు. మృతుల చిత్రపటాల వద్ద స్థానిక నాయకులతో కలిసి నివాళులర్పించారు. కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటామని అన్నారు. రాష్ట్రంలో రానున్నది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, వైస్‌చైర్మన్ నరేందర్, డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి రాజుయాదవ్, జిల్లా సీనియర్ నాయకులు, కాకులమర్రి ప్రదీప్‌రావు, తాటి కృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, వలీబాబా, కూర్బన్ ఆలీ, రాజేందర్, తిరుపతి, శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్‌చార్జి శ్రీహరి పాల్గొన్నారు.

మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు

కుమ్రంభీం ఆశయాలను కొనసాగించాలి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

గోవిందరావుపేట, అక్టోబర్ 20 : జల్ జంగిల్ జమీన్ నినాదంతో ముందుకు నడిచిన వ్యక్తి కుమ్రంభీం అని, ఆయన ఆశయ సాధనతో ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమశాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మండలంలోని పస్రా గ్రామంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి(తుడుందెబ్బ) ఆధ్వర్యంలో కుమ్రంభీం 84వ వర్ధంతిని చింత కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరై కుమ్రంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన యుద్ధవీరుడు, ఆదివాసీల ముద్దు బిడ్డ కుమ్రంభీం అని అన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు నెమలి నర్సయ్య, శ్యామ్, కూరాకుల సమ్మయ్య, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు వట్టం జనార్దన్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్, గొంది కిరణ్, ఆదినారాయణ, ముద్దబోయిన రాము, సాయిబాబాతోపాటు పలువురు ఉన్నారు.


కుమ్రంభీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క

విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

తాడ్వాయి : ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌ను బంగారుమయం చేసుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని బయ్యక్కపేటలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలను ఆదివారం రాత్రి ఆమె ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని అన్నారు. హాస్టల్‌లో ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ పాల్గొన్నారు.

గోశాలకు తరలిస్తున్న గోవుల పట్టివేత

వివరాలు సేకరించిన పోలీసులు

తాడ్వాయి, అక్టోబర్ 20 : గోవులను పోషణ కోసం మూడు డీసీఎం వ్యాన్‌లలో తరలిస్తున్న గోవులను ఆదివారం బీజేపీ నాయకులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా అరిగిపల్లికి చెందిన సుబ్బరాజు శ్రీకృష్ణ మహిమాన్విత లలిత చారిటబుల్ ట్రస్ట్‌తోపాటు గోశాలను నిర్వహిస్తాడు. ఇతను ప్రతి సంవత్సరం శివమాల ధరించిన అనంతరం హిమాలయాలకు వెళ్లి రెండు నెలలపాటు అక్కడే ఉంటాడు. మరికొద్ది రోజులలో సుబ్బరాజు హిమాలయాలకు వెళ్లనుండటంతో గోవులను పోషణకు భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలోని ధనలక్ష్మి, నందీశ్వర గోశాలకు తరలించేందుకు మూడు డీసీఎం వ్యాన్‌లలో తీసుకుని కాళేశ్వరం వెళ్తున్నాడు. మేడారం సమీపంలో గోవులను కిందకు దింపు నీరు, మేత వేశాడు. ఆ సమయంలో గోరక్షకులు అక్కడికి వెళ్లి తమకు సమాచారం అందించారని, సుబ్బరాజు కూడా గోవుల వెంటే ఉండటంతో అతని వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించి, వారు తరలిస్తున్న గోశాలల యజమానులతో మాట్లాడి నిజమని తేలడంతో గోవులను కాళేశ్వరంలోని గోశాలలకు తరలించామని ఎస్సై తెలిపారు.

అదుపుతప్పి ఆటో బోల్తా

ములుగురూరల్, అక్టోబర్ 20 : ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడిన ఘటన ములుగు మండలంలోని జాకారం శివారు అబ్బాపురం క్రాస్ వద్ద ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా హసన్‌పర్తికి చెందిన కే శివకుమార్, అమంచ సాయి వరంగల్‌కు చెందిన సుధాకర్ ఆటోను మాట్లాడుకొని ఆదివారం సెలువు దినం కావడంతో మేడారానికి వస్తున్నారు. ములుగు మండలంలోని జాకారం వద్దకు రాగానే భూపాలపల్లి జిల్లా గోరుకొత్తపల్లి మండలానికి చెందిన సూరబోయిన ఓంప్రకాశ్ అనే యువకుడు ద్విచక్రవాహనంపై హనుమకొండకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో జాకారం శివారు అబ్బాపురం క్రాస్ వద్ద ఓంప్రకాశ్ ద్విచక్రవాహనం, ఆటో ఢీకొన్నాయి. ద్విచక్రవాహనాన్ని తప్పించబోయే క్రమంలో ఆటో యూటర్న్ వద్ద బోల్తా పడింది. ఆటో డ్రైవర్ సుధాకర్, సాయి, శివకుమార్, ఓంప్రకాశ్‌కు సైతం గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.

స్వచ్ఛందంగా కాల్వలో పూడికతీత

వెంకటాపురం(నూగురు), అక్టోబర్ 20 : పాలెం ప్రాజెక్టు కాల్వలో పూడిక తీత పనులను రైతులు ఆదివారం స్వచ్ఛందంగా చేసుకున్నారు. వాజేడు మండలం ప్రగళ్లపల్లి పంచాయతీ పరిధిలోని ఆరుగుంటపల్లి గ్రామ సమీపంలో పాలెం ప్రాజెక్టు కాల్వలో మట్టి పేరుకు పోయి పిచ్చి మొక్కలు పెరిగాయి. దీంతో సాగునీరు సక్రమంగా రాకపోవడంతో రైతులే ఆదివారం కాల్వలో పూడిక తీత పనులు చేశారు.

రామప్ప ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

రామప్పలో పర్యాటకుల సందడి

వెంకటాపూర్, అక్టోబర్ 20 : రామప్ప దేవాలయం ఆదివారం పర్యాటకులతో సందడిగా మారింది. తెలుగు రాష్ట్రాలతోపాటు రాజస్థాన్, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి పర్యాటకులు, పలువురు అధికారులు, రాజకీయ నాయకులు సందర్శించారు. ఆలయ అర్చకులు హరిశేశర్మ, ఉమాశంకర్ పూజలు చేసి వారికి తీర్థ ప్రసాదాలు అ